తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగామ | ములుగు | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | మహబూబాబాద్
నిర్మల్ | మంచిర్యాల | కొమురం భీం అసిఫాబాద్
ఆదివారం
16 నవంబర్ 2025
పేజీలు : 08





# భూగర్భ జలాల స్థాయిని పెంచడానికి చర్యలు తీసుకోవాలి

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద..**

వరంగల్ ప్రతినిధి/దుగ్గొండి, నవంబర్ **15:(జనం సాక్షి):** జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని పెంచడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. శనివారం దుగ్గొండి మండలం లోని తొగర్రాయి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన నీటి పౌండ్ నిర్మాణాలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గాచేపట్టడానికి తగుసూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామంలో జలశక్తి అభియాన్ పథకం లో భాగంగా రైతు కొత్తపల్లి రమేష్ భూమిలో నిర్మించిన ఫారం పాండ్‌ను పరిశీలించారు. రైతుతో మాట్లాడి పాండ్ ఉపయోగాలు, ప్రయోజనాలు తెలుసుకొని పథకం అమలు తీరును పరిశీలించి మాట్లాడుతూ జలశక్తి అభియాన్ పథకం కింద నీటిని ఒడిసిపట్టే కార్యక్రమాలను విజయవంతం గా చేపట్టడం వల్ల జిల్లాకు కోటి రూపాయలు అవార్డు లభించిందని ఇట్టి ప్రతిభ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గత సంవత్సరం లాగే ఈసారి కూడా అవార్డు పొందడానికి ప్రస్తుతం పూర్తి చేసిన పద్ధతి లోనే పనులన్నింటినీ బాధ్యత యుతం గా చేస్తూ అట్టి సమాచారాన్ని ఎప్పటికపుడు పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఫారం పాండ్ ద్వారా పత్తి పంటకు అందుతున్న నీటిని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్ హార్టికల్చర్ ప్లాంటేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, ఏపీడీ శ్రీవాణి, ఎంపీడీవో అరుంధతి, ఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, క్లస్టర్ టీఏలు సుధాకర్, సురేష్, టీఏ బద్రు, పీఎస్ వాణి, ఎఫ్ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ **15, (జనంసాక్షి) :** వృద్ధులు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి యాదయ్య, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, అధికారులు, వృద్ధులతో కలిసి వాకథాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు తమ జీవితంలో ఎదురైన సవాళ్లను అధిగమించి ఎంతో అనుభవంతో తమ పిల్లలకు భవిష్యత్తు మార్గదర్శకాలను సూచిస్తారని తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, వయోవృద్ధులు హక్కులు, చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వృద్ధులు తమ యవ్వనంలో చేసిన అభివృద్ధి ఫలాలను మనం అనుభవిస్తున్నామని తెలిపారు. ఈ నెల 21వ తేదీన పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో వయోవృద్ధులకు వారి హక్కులు, చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వయోవృద్ధులకు పోలీస్ శాఖ నుండి చట్టం ప్రకారం సంక్షేమ శాఖ పరిధిలో సహాయం చేసేందుకు ముందుంటామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు, ఉద్యోగాలు ఇప్పించి తర్వాత వారి నిరాదరణతో పోషణ కష్టంగా మారే పరిస్థితులు వస్తున్నాయని, వయోవృద్ధుల చట్టం ప్రకారం పోషణ తమ హక్కు అని తెలుసుకునే విధంగా వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీడిగడ్డ.... గుడుంబాకు అడ్డ!







- **రాత్రివేళల్లో తయారీ...**
- **పగలంతా అమ్మకాలు...**
- **చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు...**
- **గుడుంబాను అరికట్టాలని కోరుతున్న తండావాసులు, గ్రామస్తులు...**

చెన్నారావుపేట, నవంబర్ 15 (జనం సాక్షి): జీడిగడ్డ తండా గుడుంబాకు అడ్డగా మారింది. చెన్నారావుపేట మండలంలోని జీడిగడ్డ తండా గ్రామంలో 520 మంది జనాభా 126 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఈ తండాలో రాత్రి అయిందంటే చాలు ఇళ్లలో ఇంటింటికి గుట్టు చప్పుడు కాకుండా గుడుంబాను తయారు చేస్తుంటారు. తయారుచేసిన గుడుంబాను పగలు బహిరంగంగా అమ్మకాలు చేపడుతుంటారు. సమీప గ్రామాలైన ఉప్పరపల్లి, కొత్తపల్లె, చుట్టుప్రక్కల గ్రామాలు, తండాల నుండి వచ్చి గుడుంబా ప్రియులు గుడుంబాను సేవిస్తుంటారు. కొందరు ఎవరికీ అనుమానం రాకుండా ప్యాకెట్లలో గుడుంబా అమ్మకాలను సైతం చేపడుతున్నారు. అంతేకాక ఇక్కడి నుండి వరంగల్, హనుమకొండ, నర్సంపేట, నెక్కొండ ప్రాంతాలకు తయారుచేసిన గుడుంబాను కొందరు అమ్మకం దారులు యదేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొంతమంది గుడుంబానే వ్యాపారంగా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నానే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. బహిరంగంగా ఇంత తతంగం జరుగుతున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు తండాకు చెందిన కొందరు స్వయంగా సమాచారం ఇచ్చినా తమకేమీ పట్టనట్లుగా 'మామూలుగా' తీసుకుంటున్నారని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి తండాలో గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించి గుడుంబాను తయారు చేయకుండా అమ్మకాలు చేపట్టకుండా అరికట్టాలని తండావాసులు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకుంటాం

- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**బోథ్, నవంబర్ 15(జనంసాక్షి) :** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టవేస్తామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం బోథ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. అలాగే మహారాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ అయిన ఘనపూర్ వద్ద అక్రమ మద్యం గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే పేకాట మట్కా నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. అలాగే పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితుల పట్ల సక్రమంగా వ్యవహరించి ప్రజలలో పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలన్నారు. అలాగే ప్రజలు ఎటువంటి సహాయం కావాలన్నా డయల్ 100 ను వినియోగించుకోవాలన్నారు. ఇందులో ఆదిలాబాద్ జిల్లా డీఎస్పీ జీవన్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ గురు స్వామి ఎస్ఐలు శ్రీ సాయి, సంజయ్ కుమార్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజీపడి కేసులను పరిష్కరించుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**కేసుల్లోని ఇరువర్గాలు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు తెలిపారు. జిల్లాకేంద్రంలోని కోర్టు ప్రాంగాణాల్లో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాజీ మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా కక్షిదారుల విలువైన సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందని అన్నారు. చిన్నచిన్న పంతాలు, పట్టింపులకు పోయి పగలు ప్రతీకారాలు పెంచుకొని కేసుల్లో ఇరుక్కుని పోలీసులు, కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, ప్రతి ఒక్కరూ సోదరాభావంతో మెలగాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి నాగరాజ్, ప్రిన్సిపల్, జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, సీఐ నరేష్ కుమార్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమలనాథ స్వామి దేవాలయంలో రెండవ రోజు ఘనంగా పవిత్రోత్సవాలు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 15 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ని తిరుమల నాద స్వామి వారి దేవాలయంలో రెండవ రోజు శనివారం పవిత్రోత్సవాలు ప్రధాన అర్చకుడు రామానుజాచార్య లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సేవాకాల నివేదన ద్వారాతోరణా పూజ,అగ్ని ఆరాధన,మూల మంత్రహవనము,వేద దివ్య ప్రబంధ పారాయణ, నిత్యాపూర్ణ హారతి, నిత్యా ప్రసాదగోష్ఠి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి దాత కలకోట రంగాచార్యులు,ఆలయ ప్రధా న అర్చకులు కలకోట రామానుజ చార్యులు,పూజారు లు అరుట్ల రఘునాథ చార్యులు,రామాయణం విష్ణు నరేందర్, మధు,రేఖ, మంజుల, రమాదేవి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించాలి

**నడికూడ, నవంబర్ 15 (జనం సాక్షి):**గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా బాల బాలికలందరూ బడికి వెళ్లేలా చూడాల్సిన బాధ్యత బాలల పరిరక్షణ కమిటీపై ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. హేమలత అన్నారు. శనివారం రోజున నడికూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ కార్యదర్శి బిక్షపతి అధ్యక్షతన బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల గురించి వివరించారు. ఆపదలో ఉన్న మహిళలు టోల్ ఫ్రీ నెంబర్ 181 కు కాల్ చేసి తగిన న్యాయ సహాయం పొందాలన్నారు. ఐసిడిఎస్ అధికారి ఎం. సుజాతా దేవి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలబాలికలు, అమ్మానాన్న లేని పిల్లలు కు మిషన్ వాత్సల్య ద్వారా ఆశ్రయం కలుగుతుందని తెలిపారు. అక్రమ దత్తత, బాల కార్మిక సమస్యల వల్ల ఇబ్బంది పడుతున్న వారు 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాచ్ టచ్, 1098,181 టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు డి. కళావతి, సంపూర్ణ, ఎన్. అనిత, డి. వినోద ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# భగవాన్ బిర్సా ముండా పోరాటం చిరస్మరణీయం



**మంగపేట నవంబర్ 15(జనంసాక్షి)**భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలను శుక్రవారం మండల వ్యాప్తంగా ఆదివాసీయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మంపేట గ్రామపంచాయతీ పరిధిలో జయంతి వేడుకలను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఆ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి నాలి రాంబాబు హాజరై భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా జయంతిని కేంద్ర ప్రభుత్వం ' జన జాతీయ గౌరవ్ దివాస్' గా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎంతోమంది గిరిజన వీరులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ లు ఆదివాసీల కోసం చేసిన పోరాటాల గురించి వివరించారు. 150 సంవత్సరాల క్రితం ఆదివాసీలు వారి హక్కుల కొరకు పోరాడుతుంటే దానికి నాయకత్వం వహించి వారిలో ఆత్మవిశ్వాసాలు నింపారు. ఆయన తన 25 సంవత్సరాల వయసులోనే జైలు లో మరణించడం జరిగిందని తెలిపారు. ఆదివాసులు భగవాన్ బిర్సా ముండా లాంటి గొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని వారు కోరారు. కార్యక్రమంలో తిమ్మంపేట పిసా కమిటీ ఉపాధ్యక్షుడు కల్తీ మధు, పిసా మొబిలైజర్ పాయం రమేష్, కెక్కెం జగదీష్ , కోరం మొగిలి, కొమరం , కోరం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతోనే రైతుల అభివృద్ధి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు, నవంబర్ 15 (జనం సాక్షి): సహకార సంఘాలు బలంగా ఉంటేనే రైతులు ఆనందంగా ఉంటారని,ప్రభుత్వ సహకార సంఘాలు బలోపేతం చేసుకోవాలి. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ రెడ్డి కోటి పది లక్షల రూపాయల నిధులతో భవనం ప్రారంభోత్సవం నాలుగు నెలల 15 రోజులలో భవనం పూర్తి చైర్మన్ తో పాటు, డిసిఓను అభినందించిన రేవూరి ప్రకాష్ రెడ్డి ఆత్మకూరు మండలం పెంచికలపేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో నీరుకుళ్ళ గ్రామంలోని కందిబండ వద్ద ధాన్యం సేకరణ డ్రై షెడ్ కు భూమి పూజ,ఫర్టిలైజర్ గోదాం డ్రై షెడ్ కార్యాలయమునకు భూమి పూజ చేశారు. అలాగే డిసిసిబి డైరెక్టర్,పిఏసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచికలపేట గ్రామంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా పిఏసిఎస్ పెంచికల పేట నూతన భవనం ప్రారంభోత్సవం నీరుకుళ్ళ లో టీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏ 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించి, ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ శ్రీనివాస్ రెడ్డి, డి సి ఓ సంజీవరెడ్డిని ఈ సందర్భంగా మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరం అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్, తదితర సేవలు అందిస్తున్నారన్నారు. ఇదే పూర్తిగా తీసుకొని డ్వాక్రా గ్రూపులను చేయించి ప్రోత్సహించి, మహిళా బ్యాంకులు, మహిళా సాధికార లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మహిళల ఆర్థిక వ్యవస్థ పరకాల మహిళా డైరీ ఏర్పాటుకు కృషి చేస్తుందని, రైతు కుటుంబాలు గౌరవంగా ఉండాలంటే, సహకార సంఘాలు బలోపేతం కావలసి ఉందన్నారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించడం, రైతులకు సాగు విధానం, ఆధునిక వ్యవసాయం, తదితరా అంశాలకు సహకార సంఘాలు తోడ్పడతాయన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని, అభివృద్ధిలో రాజకీయాలు వద్దు అని, పనిచేసే వారికి రాజకీయాలకతీతంగా ప్రోత్సహిస్తాను అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చేస్తున్న ప్రతి పనికి అధికారుల సహకారం ఉండడం వలనే ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సంజీవరెడ్డి, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో పురం రమేష్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఆత్మకూరు వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, జిల్లా నాయకులు మార్క రజనీకర్ గౌడ్, కక్కర్ల రాజు, రవీందర్, సి ఈ ఓ ఓదెల లక్ష్మయ్య, మానగాని మల్లికార్జున్, జిల్లపెల్లి రఘు పిఏసిఎస్ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏవీవీలో వీనుల విందుగా భాగవత పద్య పఠన పోటీలు

**వరంగల్ ఈస్ట్, నవంబర్ 15 (జనం సాక్షి)**స్థానిక ఏవీవీ జూని యర్ కళాశాలలో పాఠశాల స్థాయి విద్యార్థులకు పోతన భాగవత పద్య పఠన పోటీలు ఆనంద ఉత్సాహాల మధ్య వీనుల విందుగా జరిగినవి. సభా అధ్యక్షత వహించిన ఆచార్య ఎస్ ఎస్ వి ఎన్ శర్మ తాను బాల్యంలో 50 50 పోతన పద్యాలు నో టికి ాని అప్ప చెప్పే వారమని ప్రతి వ్యక్తికి చిన్నప్పటినుండే భక్తి జ్ఞానము కలిగితే భవిష్యత్తు చాలా బాగా ఉంటుందని దానికి పోతన భాగవతం ఎంతో తోడ్పడుతుందన్నారు కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ గత 80 సంవత్సరాల నుండి ఈ ప్రాంగణంలో ఆచార్య చందా కాంతయ్య శ్రేష్టి ఆలోచనకు అనుగుణంగా ఈ పద్య ప ఠ ణ పోటీలు నిర్వహించి ఎంతోమంది విద్యార్థుల లో భక్తిని కలిగిస్తూ విద్యార్థులు మంచి మార్గంలో నడుచుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో మనం గౌరవంగా బ్రతకాలంటే భాగవతం చదవాలన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ భు జేదర్‌గారు మాట్లాడుతూ భాగవత పద్యాలు నేర్చుకొని అందులో భావాన్ని గ్రహించి మీరంతా మంచి విద్యలు గందె శ్రీనివాస్ మాట్లాడుతూ




ఈ సంవత్సరం దక్షయజ్ఞం నుండి మీకు పద్యములు ఇచ్చామని వాటిని బాగా చదివి మీరు భగవంతుని కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ పోటీ కార్యక్రమంలో 34 పాఠశాలల నుండి 1600 మంది విద్యార్థులు పాల్గొని ఏవీ వీ ప్రాంగణమును పవిత్రమొనర్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ కొడిమాల శ్రీనివాసరావు పాలకవర్గ శాశ్వతసభ్యులు శ్రీ చందా శ్రీకాంత్ ఏవీ వీ విద్యాసంస్థల అధ్యాపక అధ్యాపకేతరబృందం న్యాయ నిర్ణేత లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో ముదిరాజ్ జెండా ఎగరాలి




**రాయపర్తి,నవంబర్ 15(జనంసాక్షి):**ప్రతి పల్లె పల్లెలో ముదిరాజ్ జెండా ఎగురలనితెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ ముదిరాజ్,తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం,తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11 వార్షికోత్సవ వేడుకల గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా తెలంగాణ ముదిరాజ్ మహాసభ డిమాండ్ బిసి డి లో ఉన్న ముదిరాజులను బిసి ఏ లోకి మార్చాలని అన్నారు.గౌడ కులస్తులకు,నేతన్నలకు 50 సంవత్సరాల వృద్ధాప్య పింఛన్ మత్స్యకారులకు కూడా 50 సంవత్సరాలు దాటిన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖకు 3000 కోట్లు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.మత్స్యకారులకు చేప పిల్లలకు బదులు సొసైటీలకు రైతు భరోసా లాగా డబ్బులు కేటాయించి ఇవ్వవలెను ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభల మండల ప్రధాన కార్యదర్శి కనుకుట్ల లక్ష్మీనారాయణ ,మండల ఉపాధ్యక్షులు కనుకుట్ల యాకయ్య ముదిరాజ్,రాయపర్తి సొసైటీ కార్యదర్శి చెవు యాకయ్య,ముదిరాజ్ కొల్లన్ పల్లి సొసైటీ అధ్యక్షులు మిట్టపల్లి వెంకటనాదం ముదిరాజ్,దొంతర బోయిన మహేందర్ ముదిరాజ్,కుక్కల సురేష్ ముదిరాజ్,మైలారం సొసైటీ ప్రధాన కార్యదర్శి బోయిన కుమార్ ముదిరాజ్,అశోక ముదిరాజ్,ముద్రబోయిన కొమురయ్య ముదిరాజ్,ముద్రబోయిన రాజు ముదిరాజ్,ముద్రబోయిన నరేష్ ముదిరాజ్,ఊగ ప్రభాకర్ ముదిరాజ్,బండారి దినేష్ ముదిరాజ్, మహంకాళి యాకయ్య ముదిరాజ్,కుక్కల సతీష్ ముదిరాజ్,బండారి శ్రీకాంత్ ముదిరాజ్, పులిగుజ్జు దినేష్ ముదిరాజ్, ముద్రబోయిన విష్ణు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**నర్సంపేట నవంబర్ 15 ( జనం సాక్షి)**పండిత జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పిల్లలందరూ బాలల దినోత్సవం జరుపుకుంటారు.పిల్లలందరూ ముద్దుగా చాచా నెహ్రూ అని మన భారతదేశానికి మొట్టమొదటి ప్రధానిని పిలుచుకుంటారు. ఈ సందర్భంగా గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పిల్లలందరూ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు అందరూ వివిధ రకాల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు.అదేవిధంగా ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొని ఆనంద భరితులయ్యారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు . పాల్గొని విద్యార్థులతో ఆటలు ఆడించి,పాడించి వారిలో స్పూర్తినిం పారు. స్వయంగా కబడ్డీ క్రీడాకారుడు అయిన ఆయన ఆటలు విద్యార్థులు మానసికంగా శారీరంగా ఎదగడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ . మాట్లాడుతూ చాచా నెహ్రూ . గొప్పతనం గురించి పిల్లలకు వివరించారు విద్యార్థుల్లో సమైక్యత భావనను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని వివరించారు. విద్యార్థులకు సాంస్కృతిక నృత్య కార్యక్రమాలకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనను తిలకించిన వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తపరిచి వారిని దీవించారు.

# సర్వాపురం పద్మశాలి సంఘానికి గేటు వితరణ

**నర్సంపేట నవంబర్ 15 ( జనం సాక్షి)** నర్సంపేట సర్వాపురం పద్మశాలి సంఘానికి మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్ గేటును వితరణ చేశారు.ఈ సందర్భంగా సర్వపురం అధ్యక్షులు కూచన రవీందర్ ఆధ్వర్యంలో కార్యవర్గంతో పాటు సంఘం ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం పెండెం శివానంద్ మాట్లాడుతూ సర్వాపురం పద్మశాలి సంఘం సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఐక్యమత్యంతో ఉంటే ఎటువంటి విజయాలనైన సాధించవచ్చని సర్వాపురం పద్మశాలి సంఘం నిరూపించిందని అన్నారు. పొదుపు సంఘం,చిట్టి ల ద్వారా సర్వాపురం పద్మశాలి సంఘం లాభాల బాటలో నడుస్తున్నందుకు అధ్యక్షులు కూచన రవీందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.



అందరి సహాయ సహకారాలతో సర్వాపురం పద్మశాలి సంఘం ముందుందని సర్వపురం అధ్యక్షులు కూచన రవీందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బాల్నే సుభాష్, జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేశం, కూచన రాజు, బిట్ల మనోహర్, తక్కలపల్లి సోమేశ్వర్, సామల కొమరయ్య, ఎల్లేశం, నరేందర్, వేణు, బండారి నాగరాజు, సామల రాంశ, కుసుమ శంకర్,అందే వెంకటేశ్వర్లు మాచర్ల రమేష్, కుసుమ కుమారస్వామి, కన్న గణేష్, శ్రీనివాస్, విద్యాసాగర్ తో పాటు సర్వాపురం పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివశంకర్ గౌడ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బత్తిని శివశంకర్ గౌడ్ ను నియమించినట్లురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ లు శనివారం తెలిపారు.జిల్లాలోని గణపురం మండలానికి చెందిన బత్తిని శివశంకర్ గౌడ్ బీసీల అభ్యున్నతికి పాల్పడుతున్నందున ఆయన సేవలను గుర్తించి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ మేరకు నూతనంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడింట్ గా నియమించినందుకు గాను జాతీయ నేత ఆర్ కృష్ణయ్య, పులి శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపాడు.

## ఇది ప్రజా ప్రభుత్వమని నిరూపించిన జూబ్లీహిల్స్ ఓటర్లు

# జంగిటి విద్యనాథ్



**బచ్చన్నపేట నవంబర్ 15( జనం సాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవును భారీ మెజార్టీతో గెలిపించి ఇది ప్రజా ప్రభుత్వమని నిరూపించారని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. మండల కేంద్రంలో నవీన్ యాదవ్ 24 వేల 729 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచిన ందుకు బాణాసంచా పేల్చి అందరికీ మిఠాయి పంచుతూ విజయోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది ప్రజా విజయమని ప్రజా ప్రభుత్వ విజయమని డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి విజయమని ఆనందం వ్యక్తపరిచారు. ప్రతిపక్షం వాళ్లు ఎన్ని కుట్రలు చేసినా ఎన్నికలు ఏవైనా విజయం మాత్రం కాంగ్రెస్ పార్టీ దేనని అందుకు నిదర్శనమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలని అన్నారు .జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి. రాష్ట్ర యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ లోని అన్ని ప్రాంతాల్లో మండల నాయకులు ఎన్నికలలో ప్రచారం జరిపించి ఈ విజయంలో కీలకపాత్ర పోషించారని ,పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 15 ( జనం సాక్షి, ) :**స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గపరిధిలోని చిన్నపెండ్యా లగ్రామంలోని బివైజి గార్డెన్లో గ్రామానికి చెందిన బత్తుల రాణి- రాజన్ బాబు కూతురు నందిని-సంతోష్ కుమా ర్ ల వివాహ మహోత్సవ వేడుకలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించినారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘన పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు.మాజీ ఎమ్మెల్యే ఎం ధర్మారావు నూత న వధూవరులను ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజి ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 15 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటే శ్వరస్వామి దేవస్థానంలో శనివారంరోజును పురస్కరించుకొని ఆల యకార్యనిర్వా హణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో శ్రీస్వామి వారి వార కల్యాణ ము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వ హించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ అనంత రం అన్నప్రసాదవితరణ కార్యక్ర మంచేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమా చార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజశేఖర్, అన్నప్రసాద దాతలు గంప చంద్రు డు - భాగ్యలక్ష్మి, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల కన్నాలలో నిర్మించాలి

## సింగరేణి కార్మిక సంఘులా ఐక్యవేదిక డిమాండ్

**బెల్లంపల్లి, నవంబర్ 15, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కన్నాల శివారు సర్వే నెంబర్ 60లో భూమి కేటాయించి నిర్మించాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శాంతి ఖని, 65, 85డిప్, మధ్యలో 25 ఎకరాల స్థలం కేటాయించినట్టుగా పుకార్లు షికార చేస్తున్నాయన్నారు. దీన్ని ఆసరా తీసుకొని భూకబ్జాదారులు కూడా పెట్రేగిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. బెల్లంపల్లిలో ఎక్కడ ప్రభుత్వ భూములు లేనట్టు, సింగరేణి లీజు భూములు ప్రభుత్వానికి అప్పజెప్పనట్టు, శాంతి ఖని గని అవసరాలు, భవిష్యత్తు విస్తరణ కోసం ప్రభుత్వానికి అప్పగించని సింగరేణి భూమిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు స్థలం కేటాయించడం విడ్డూరమన్నారు. భవిష్యత్తులో సింగరేణి శాంతిఖని ఓపెన్ కాస్ట్ గా లేదా లాంగ్ వాల్ ప్రోజెక్టు మైన్ గా మార్చే ప్రణాళికలు సిద్ధం చేస్తుండగా అటువంటి స్థలంలో ఇంటిగ్రేటెడ్ నిర్మాణానికి పూనుకోవటం దురదృష్టకరమన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారుల వైఫల్యం వల్ల చిరు వ్యాపారస్తులు, చేపల మార్కెట్ కోసం సింగరేణి ఫంక్షన్ హాల్ ఆనుకొని ప్రజాధనంతో కట్టిన షెడ్లను రోడ్డు విస్తరణ పేరుతో కూల్చేసిన సంఘటన బెల్లంపల్లి ప్రజల కండ్ల ముందు కదలాడుతూనే ఉన్నదని, అయినప్పటికీ భవిష్యత్తులో సింగరేణి విస్తరించాలనుకొనే పరిసరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు స్థలం కేటాయించడం అనాలోచితమైనదన్నారు. బెల్లంపల్లి మండలం కన్నాల శివారు



సర్వే నంబర్ 60లో దాదాపు 50 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందని, ఇప్పటికే ఈ స్థలం కబ్జాకు గురై దర్జాగా అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. అమ్ముకోవడమే కాకుండా కంచ నిర్మించుకొని సిమెంటు పోళ్ళు వేసి దర్జాగా అనుభవిస్తున్నారన్నారు. దీనిపై రెవెన్యూ, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరి కబ్జాలు పైరవీలు చేసి పబ్బం గడుపుకునే ఒక సెక్షన్ ఈ అక్రమాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మనీరామ్ సింగ్, ఎండి చాంద్ పాషా, అంబాలా మహేందర్, ఏ శ్రీనివాస్, లక్ష్మణ్, బి మల్లయ్య పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**నల్లబెల్లి, నవంబర్ 15 (జనంసాక్షి):** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని శనిగరం, కన్నరావుపేట, గోవిందపురం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొలువలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. దళారులు చెప్పే మాయ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకే విక్రయించాలని సూచించారు. రైతులు పండించిన ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2389, సాదరణ రకం వరి ధాన్యానికి రూ.2369 మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్, మండల నాయకులు జెట్టి రామ్మూర్తి, బత్తిని మహేష్, మునీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేల్పూరి జ్యోతి, మాజీ సర్పంచ్ కరివెందుల వెంకట్ రెడ్డి,ఏవో బన్న రజిత, ఏఈఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో ఇండక్షన్ ప్రోగ్రాం




**బెల్లంపల్లి, నవంబర్ 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో 2025-26 విద్యా సంవ త్సరంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులకు, వారికి బోధించే కౌన్సిలర్లకు ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏకాంబరం తెలిపారు. ఇదే రోజు నుంచి స్టడీ సెంటర్లో కాంటాక్ట్ కం కౌన్సెలింగ్ క్లాసెస్ కూడా నిర్వహించనున్నట్లు వివరిం చారు. విద్యార్థులు, కౌన్సిలర్లు తప్పకుండా సకాలంలో హాజరై ప్రస్తుత విద్యా సంవత్స రం సమాయత్తాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా బిర్సా ముండ 150వ జయంతి వేడుకలు



**నెరడిగొండ నవంబర్15(జనంసాక్షి):** మండలంలోని లింగట్ల గ్రామంలో బిర్సాముండ 150వ జయంతిని పురస్కరించుకొని "జన జాతీయ గౌరవ దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆది కర్మయోగి అభియాన్ బ్లాక్ మాస్టర్ ట్రేని జాదవ్ తానాజీ మాట్లాడుతూ భారతదేశ గిరిజన స్వతంత్ర్య సమరయోధుడు, వలసవాద వ్యతిరేకి అయినా భగవాన్ బిరుసముండా జన్మదినాన్ని పురస్కరించుకొనిభారతదేశం ప్రతి సంవత్సరం నవంబర్ 15న జన జాతీయ గౌరవ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని,భారత స్వతంత్ర పోరాటంలో గిరిజన వీరుల త్యాగాలను వారి సహకారాన్ని స్మరించుకోవడం,గిరిజన సంస్కృతి సాంప్రదాయం వారసవతాన్ని గౌరవించడం జరుగుతుందని,ఇందులో భాగంగా ఆది కర్మయోగి అభ్యన్ పథకం ద్వారా గిరిజన అభివృద్ధి కొరకు దేశం మొత్తంగా 80 వేల కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ టి సునీల్ ఠాకూర్ ఉపాధ్యాయులు మోతిలాల్ గ్రామ పటేల్ పెందూర్ అసే రావు భీమరావు సంతోష్ అనంతరావు మెర్వాన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**బెల్లంపల్లి, నవంబర్ 15, (జనంసాక్షి)** : జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు మురళి మెమోరియల్ క్రీడాకారులు ఎంపికయ్యారని అకాడమీ బాధ్యులు అల్లం వెంకటేశ్వర్లు, జాడి శేఖర్ తెలిపారు. అండర్ 19 విభాగంలో తోట పున్నం చంద్రు, దుర్గం రోహిత్, గూమాల వినీల్ మహబూబ్‌నగర్‌లో జరిగే ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. అండర్ 17 విభాగంలో కొలిపాక హర్ష, రామటెంకి ప్రియతమ్ ఎంపికయ్యారని వీరు ఆదిలాబాద్ లో జరిగే ఎస్జిఎఫ్ జోనల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్ 14 విభాగంలో సానసాగ మోక్షిత్, చింత నిప్పుల భువన్, మాచల విహాన్ ఎంపిక ఎంపికయ్యారని వీరు ఆదిలాబాద్ లో జరిగే ఎస్జిఎఫ్ జోనల్ పోటీలలో పాలొంటారని తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కోచ్ గౌతమ్, ఎంఎంసిఏ సభ్యులు అభినందించారు.

## అప్ పార్టీ ఆధ్వర్యంలో జాడు చలావ్ యాత్ర



**నిర్మల్ బ్యూరో, నవంబర్ 15(జనంసాక్షి):** వై.ఎస్.ఆర్. కాలనీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జాడు చలావ్ యాత్ర' విజయవ ంతంగా ముగిసింది. జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ నాయకత్వంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను ఆప్ నాయకులు తెలుసుకున్నారు.

యాత్రలో కాలనీలో అధ్వాన్న రహదారులు, డ్రైనేజీ లేమి, మురుగునీటి నిల్వ, దోమల బెడద, మలేరియా- డెంగ్యూ వ్యాప్తి, చెత్త పేరుకుపో వడం, ముంపు ప్రమాదం వంటి తీవ్రమైన సమస్యలు రాజ్యమేలు తున్నాయని. అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆప్ పార్టీ రోడ్ల మరమ్మతులు, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ, చెత్త తరలింపు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, వీధి దీపాల ఏర్పాటు, ముం పు సమస్యకు శాశ్వత పరిష్కారం వంటి చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బైండ్ల శ్రీనివాస్, వినోద్ కుమార్, అబ్దుల్ సాదిక్, షేక్ ఇమామ్,హైమద్ పాల్గొన్నారు.

## బొగ్గు నాణ్యత పై అవగాహన కార్యక్రమం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** బొగ్గు నాణ్యత వారోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సింగరేణి జిఎం మునిగంటి శ్రీనివాస్ హాజరై ఉద్యోగుల ందరికీ బొగ్గు నాణ్యత పై అవగాహన కల్పించి బొగ్గు నాణ్యత ప్రతిజ్ఞను చేపించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్య మైన బొగ్గును అందించాలని, నాణ్యతే ప్రగతికి ప్రామాణికమని,నాణ్యత పరింక్షణ అందరి బాధ్యత అని తెలుపుతూ ప్రస్తుత పోటీ మార్కెట్లో విదేశాల నుండి దిగుమతి అవుతున్న బొగ్గుకు దీటుగా సింగరేణి సంస్థ కూడా బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకుంటుందని,నాణ్యమైన బొగ్గును రవాణా చేసినప్పుడే సంస్థ అభివృద్ధి బాటలో నడుస్తుందని, వినియోగదా రులకు గ్రేడ్ సాటిస్ఫాక్షన్ తప్పనిసరిగా అందించాలని,కంపెనీ నిర్దేశించిన లక్ష్యాన్ని నాణ్యతతో రవాణా సూచించారు. కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు పరిసర ప్రాంతాలను పర్యావరణ సమతుల్యం పెంపొందేలా గ్రీనరీ పెంచాలని సూచించారు.

## తెలంగాణ జనసమితి ప్లినరీ పోస్టర్ల విడుదల

**బెల్లంపల్లి, నవంబర్ 15, (జనంసాక్షి):** తెలంగాణ జనసమితి రెండవ జిల్లా ప్లినరీ వాల్ పోస్టర్లను శనివారం విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు రామ చంద్రరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బందెల బాబన్న, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జి మాడుగుల ప్రసాద్, టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు నీరటి రాజన్న ఆధ్వర్యంలో ప్లినరీ పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ ప్లీనరీకి ముఖ్యఅతిథిగా తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎం కోదండ రాం హాజరవుతారని తెలిపారు. మంచిర్యాల జిల్లా ప్రజలు ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలు, 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై చర్చించి తగు విధాన నిర్ణయాలపై చర్చిస్తారని తెలిపారు. ప్లీనరీ జిల్లా కేంద్రంలోని సుచిత్ర ఫంక్షన్ హాల్ జయశంకర్ ప్రాం గణంలో ఉదయం 10 గంటల ప్రారంభం అవుతుం దన్నారు. ప్లీనరీకి జిల్లా నలుమూలల నుంచి తెలంగాణ జన సమితి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహమ్మద్ సిరాజ్, విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు బచ్చలి ప్రవీణ్, మంచిర్యాల టౌన్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ సమ్ము రాజన్న పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**నేరడిగొండ నవంబర్ 15 (జనంసాక్షి):** మండలంలోని లక్కంపూర్ గ్రామం లో కుప్టీ ఫీడర్11 కేవి విద్యుత్ లైన్ తెగిపడి రైతు సురుసే గోవిందరావు కు చెందిన ఎద్దు మృత్యువాత చెందింది.సుమారు ధర 80 వేల వరకు ఉంటుం దని రైతు వీలపిస్తూ చెప్పాడు, ఆరుగాలం పంట పనులకు ఉపయోగిం చుకు నే ఎద్లు చనిపోవడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ ఇప్పు డెలా పను లు చేసుకు నేదని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వ కరెంట్ అధికారులు స్పందించి తగిన ఎక్స్గ్రేషియా చెల్లిం చాలని, ఇటువంటివి ఘటన పునారావృత్తం కాకుండా చూడాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## సమత డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**తొర్రూర్,15 నవంబర్ (జనంసాక్షి) :** తొరూరు పట్టణ కేంద్రంలో ని సమత డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం లో కలశాల డైరెక్టర్ పూర్వపు లయన్స్ క్లబ్ గవర్నర్ ,డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలు గా తొర్రూర్ చుట్టు ప్రక్కల ఉన్న నాలుగు మండలాలకి ఎంతో మంది విద్యార్థులు ,క్రమశిక్షణ తో చదువుకొని వివిధ ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డం మాకు చాలా ఆనందం గా ఉంది మీరు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని ,చక్కగా చుదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు,అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్.యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులు జూనియర్ లకు వెల్కమ్ చెవుతున్నా ఈ శుభవేళ మీరందరూ పట్టుదలతో ,ఒక లక్ష్యం ని పెట్టుకొని ఆ లక్ష్య సాధనలో మీరు ముందుకెళ్లండి అని తెలిపారు ,అనంతరం కళాశాల కరెస్పాండెంట్ మాట్లాడుతూ ఈ చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్న మా కళాశాల 30 సంవత్సరాలు గా ఎంతో కష్ట నష్టాలకు ఓర్చుకొని తొర్రుర్ పరిసర ప్రాంతాల్లో విలువలు,నాణ్యమైన విద్యను అందించడమే మా కలశాల యొక్క ప్రత్యేకత మీరు కూడా మంచిగా సదువుకొని యూనివర్సిటీ స్థాయి లో డిస్టింక్షన్‌లు సాదించాలి అని కోరారు,అనంతరం ప్రిన్సిపాల్ వి.వెంకన్న మాట్లాడుతూ సమత డిగ్రీ ,కళాశాల విద్యార్థిని విద్యార్థులు ,రాబోయే రోజుల్లో పరీక్షలు ఉన్నందున మీరు ఎక్కువ శాతం రిసల్ట్ వచ్చేలా చదవండి,అని తెలిపారు,ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకన్న ,డైరెక్టర్ లు రాజేందర్ రెడ్డి,రామిరెడ్డి,ఛైర్మన్ యాదగిరి రెడ్డి,కరెస్పాండెంట్ కోట. రఘు నాథ రెడ్డి,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె. రవీందర్ ,అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో ,ఆట పాట లతో కళాశాల ఆవరణ మొత్తం సందడి చేశారు.

## మోసాలకు పాల్పడుతున్న పోస్ట్ మ్యాన్ పై చర్యలు తీసుకోవాలి

**బాధితుడు మైబేల్లి**



**పర్వతగిరి నవంబర్ 15 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారంలో షేక్ ఇమ్రాన్ అనే వ్యక్తికి గత నెలలో రిజిస్టర్ పోస్టులో ఎల్ఐసి బాండ్ రాగా... అట్టి బాండు తనకు ఇవ్వకుండానే... ఇచ్చినట్టుగా స్థానిక పోస్టుమాస్టర్ సారంగపాణి ఆఫీసులో సబ్మిట్ చేశాడని.. తను ఎల్ఐసి ఆఫీస్, వరంగల్ పోస్టల్ ఆఫీస్ వెళ్లి అడగగా... మీకు బాండ్ పంపించాము... నీకు ముట్టినట్టు మా వద్ద రిసీవ్డ్ ఉంది... అని చెప్పడంతో ఆశ్చర్య పోయినట్లు... తనకు పోస్టుమాస్టర్ సారంగపాణి ఎల్ఐసి బాండ్ ఇవ్వకుండానే ఇచ్చినట్లు ఫోర్జరీ చేయడంపై... వరంగల్ పోస్టల్ సూపెండెంట్, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఇమ్రాన్ తండ్రి మైబిల్లి ఆరోపించారు. అంతేకాకుండా గ్రామంలో పింఛన్దారుల వద్ద ప్రతినెల ఆర్డి పేరుమీద ఒక్కొక్కరి వద్ద 500, వెయ్యి రూపాయలు తీసుకొని పాసుబుక్కులో రాయకుం డా, వారికి డబ్బులు ఇవ్వడం లేదని, పింఛన్ ఇచ్చే క్రమంలో ప్రతి ఒక్కరికి 16 రూపాయలు చిల్లర ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంతవరకి అతనిపై ఎంక్వయిరీ చేయడం లేదని తనకు బాండు సైతం ఇప్పటివరకు ఇవ్వలేదని... ఈ విషయమై హైద రాబాద్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోస్టల్ డిపార్ట్మెంట్ ని సంప్రదించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఈ నెల 30న శ్రీరాంపూర్ ఉద్యోగ క్రీడాకారుల ఆత్మీ సమ్మేళణం




**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** శ్రీరాంపూర్ కాలనీ ప్రగతీ స్టేడియంలో నవంబర్ 30న ఉద్యోగ క్రీడా కారులు, అధికారులు,కళాకారుల ఆత్మీ సమ్మేళణం నిర్వహించడం జరుగుతుందని ఆత్మీయ సమ్మేళణం కో ఆర్డినేటర్ గూదూరి యాదిరెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్లో క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్వహణ కమిటీ కో కన్వీనర్ ఇసంపెల్లి రాంచదర్, ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి,కోశాధికారి ఎద్దు సదయ్య,భానుప్రసాద్,మీడియా ఇంచార్జి భాస్కరి రాజేశంలతో కలిసి సమ్మేళణం వాల్ పోస్టర్ విడుదల చేసి మాట్లాడుతూ సింగరేణిలో మొట్టమొదటి సారిగా ఉద్యోగ క్రీడాకారులు, అధికారులు, కళాకారులచే ఆత్మీయ సమ్మేళణం,అలాయ్ బలయీ కార్య క్రమం నిర్వహించుకోవడం జరుగుతుం దన్నారు. సమ్మేళణనికి సింగరేణి సంస్థ సీఎండీ బలరామ్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డీసీపీ భాస్కర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతరని తెలిపారు.నిర్వాహణ కమిటీ చైర్మెన్ జీఎం శ్రీనివాస్ ఆద్వర్యంలో శ్రమయే పూజ్యతే ఆనే నినాదంతో ఆత్మీయ సమ్మేళణం జరుగుతుందన్నారు.1992 లో ప్రగతీ స్టేడియం, 1993లో సీఈఆర్ క్లబ్ ప్రారంభించుకోవడం జరిగిందని అప్పటి నుంచి ఇప్పటి వరకు 33 సంవత్సరాలుగా ప్రగతీ స్టేడియం క్రీడాకారులకు, ఉద్యోగులకు ఏంతో సౌకర్యవంతంగా మారిం దన్నారు. సమ్మేళణానికి 300 మంది క్రీడాకారులు హాజరవుతారని, 300 మంది వివరాలతో కూడిన సావెనీర్ విడుదల చేసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఆత్మీయ సమ్మేళణం నిర్వాహక కమిటి సభ్యులు రాళ్లబండి రాజన్న, శ్యాం సుందర్, గజ్జెల్లి రాజలింగు కృష్ణా, పుల్లయ్య, సతీష్ ,కార్తీక్,ఉపేందర్,కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రావూరులో తాటి చెట్లు నరికిన ఘటనపై సంఘటన స్థలంలో పరిశీలించి ఎంక్వయిరీ చేసిన

**వర్ధన్నపేట ఎక్సైజ్ ఎస్సై గంగాధర్**



**పర్వతగిరి , నవంబర్ 15 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరులో తాటి చెట్లు నరికిన ఘటనపై వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీసులు శనివారం ఎంక్వయిరీ నిర్వహించారు. గౌడ కులస్తుల స్థలంలో సుమారు 18 చెట్లు స్థానికులు నరికారని ఎక్సైజ్ సీఐ స్వరూపకు, పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఇటీవల రావూరు గౌడ సంఘం కులస్తులు ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ ఆధ్వర్యంలో నరికి వేసిన చెట్లను పరిశీలించారు. రావూరు గౌడ సంఘం అధ్యక్షులు దొమ్మటీ లక్ష్మీనారాయణ ఎంక్వయిరీ కి విచ్చేసిన ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ లకు రావూరు గీత కార్మికుల ఉపాధి కొరకు గత ప్రభుత్వం తేది. 15.6.2025 సంవత్సరములో గీత కార్మికుల ఉపాధి కొరకు రావూరు గ్రామంలో ఇతర వ్యక్తుల నుండి సర్వే నంబర్. 32_ &32A/2లలో 4.00 ఎకరాముల భూమిని ప్రభుత్వము కొనుగోలు చేసి రావూరు గీత కార్మిక సంఘం పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి సంఘ సభ్యులకు ఇవ్వడం అయినదని రావూరు గౌడ సంఘం అధ్యక్షులు దొమ్మటి లక్ష్మీనారాయణ తెలిపారు. అట్టి భూమిలో రావూరు గీత కార్మికుల ఉపాధి కోసం తాడి చెట్లు ఈత చెట్లు పెంచడం అయినది తాడిచెట్ల నుండి, ఈత చెట్ల నుండి గీత కార్మికులు వృత్తిపరముగా కళ్ళు గీసి జీవనోపాధి చేస్తున్నారు. అట్టి గీతా పారిశ్రామిక సంఘం భూమిలో తేది. 8.11.2025 రోజున చీకటి శ్రీధర్ తండ్రి మల్లయ్య, చీకటి సాయిలు తండ్రి మల్లయ్య, చీకటి ఎల్లా గౌడ్ తండ్రి మల్లయ్య , అను వ్యక్తులు బానోతు రెడ్యా తండ్రి హరి సింగ్ కర్ర కోత మిషన్ తెచ్చి అందరూ కలిసి తాటి చెట్లను కోసి కింద పడేసి ముక్కలు ముక్కలు చేసినారని రావూరు గీత కార్మిక సంఘం సభ్యులందరము కలిసి వర్ధన్నపేట ఎక్సైజ్ ఎస్ఐ గంగాధర్ కు సభ్యులు అందరు వివరించి నిందితులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని మా గీత కార్మికులకు న్యాయం చేయగలరని తెలిపారు.ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి బాదులపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ. గంగాధర్ తెలిపారు. ఎంక్వయిరీ స్థలములో గీత కార్మిక సభ్యులు పాల్గొన్నారు.

# చెరువుల ప్రాముఖ్యతను గుర్తించండి

- జిల్లా కలెక్టరేట్‌లో చెరువులు, కుంటల గుర్తింపుపై అధికారులతో సమావేశం
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 15 (జనంసాక్షి) :** జిల్లాలోని చెరువులు, కుంటల ప్రాముఖ్యతను గుర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబ రీష్ సాగు నీటిపారుదల శాఖ అధికారుల ను ఆదేశించారు. శనివారం హను మకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షత న జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో తడి నేలలు (వెట్ ల్యాండ్స్ )ను గుర్తించి వాటి పరిరక్షణకు త్వరగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం కోసం బుధవారం నాటికి నివేదికను సాగునీటిపారుదల అధికారులు అందజేయాలన్నారు. జియో శాటిలైట్ ఇమేజెస్ ద్వారా జిల్లాలో 267 చెరువులు, కుంటలు గుర్తించబడ్డాయని అన్నారు. జాబితాలో ఉన్న మేరకు 267 చెరువులు, కుంటలను స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు సాగునీట ి పారుదల శాఖ అధికారులు సందర్శించి వివరాల నివేదికను సమర్పించాల న్నారు. ప్రాధాన్యత క్రమంలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన జిల్లాలోని 11 చెరువులను సాగునీటి పారుదల శాఖ డీఈ లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత ఫార్మట్ లో సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. చెరువులు, కుంటలు ఉన్న భూములు ఎలాంటివి, నీటి సామర్థ్యం ఎంత, అక్కడి ప్రత్యేకతలు, తదితర అంశాలను తెలియజేస్తూ నివేదికను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య సర్వే కు సంబంధించిన అంశాల గురించి అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, సాగునీటిపారుదల డిఈ రామ్మోహన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్పస్వామి పడిపూజ

### ఉత్తర నక్షత్రం సందర్భంగా అభిషేకాలు,ఘనంగా అన్నాభిషేకం

**నర్సంపేట నవంబర్ 15 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ రజతోత్సవ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో రెండోరోజు అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర జాతకంతో జన్మించిన నేపథ్యంలో ప్రతీ నెల వచ్చే ఉత్తర నక్షత్ర గడియలు వస్తున్న తరుణంలో నర్సంపేట శ్రీ ధర్మ శాస్త దేవాలయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పదవ ఉత్తర నక్షత్ర ప్రత్యేక పడిపూజను శ్రీమాన్ బ్రహ్మ శ్రీ వెంకటేష్ శర్మ గురుస్వామి,ఘనాపాటి చంద్రమౌళి శర్మ తాంత్రిక పూజ,దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో దేవాలయ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు.ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై గణపతిహోమం కార్యక్రమం,ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర పడిపూజ,అష్టాభిషేకాలు,మండల కళాశాభిషేకాలు చేపట్టగా మొదటిసారిగా అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించగా ప్రత్యేక ఆకర్షణగా నిలువగా భక్తులు ఎంతగానో తరించిపోయారు.పడిపూజ దాతలుగా సింగిరికొండ రజిని మాధవశంకర్ గుప్తా, అనంతుల రాజకళ రాంనారాయణ, గౌర్రెపల్లి విజయలక్ష్మి శ్రీనివాస్, మద్దెనపల్లి అనితా దేవి ఉపేందర్,తోట ఉమారాణి బాల భాస్కర్ గుప్త, తోట స్వాతి రామ్మోహన్, వీరమల్ల ఇందిరా బాబు రెడ్డి కూతురు-అల్లుడు మండల మమత గౌరీ శంకర్ రెడ్డి కుటుంబాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. అయ్యప్పస్వామి దేవాలయంలో మొదటిసారిగా ఉత్తర నక్షత్ర, సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకల సందర్భంగా అయ్యప్ప స్వామికి అన్నాభి



షేకాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వామి బ్రహ్మశ్రీ శ్రీమన్ వెంకటేష్ శర్మ అక్కడికి వచ్చిన మహిళా భక్తులతో అన్నాభిషేకం చేయించి వివిధ కూరగాయలతో అలంకరించారు. దీంతో అయ్యప్ప స్వామి ప్రత్యేక ఆకర్షణలలో భక్తులకు దర్శనమిచ్చారు.

**సామూహిక పుష్పాభిషేకం:** మహా దివ్య పడిపూజ నిర్వహిస్తున్న సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వందలాదిమంది భక్తులతో అయ్యప్ప స్వామిపైన వివిధ రకాల పుష్పాలతో సామూహిక పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయం పదునెట్టాంబడిపై కర్పూరలో వెలిగించగా జ్యోతిరూపంలో కనిపించగా ఆలయ ప్రాంగణం చుట్టుపక్కల అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమ్రోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, గురు స్వాములు, భజనబృందం, దేవాలయ అర్చకులు,పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఎం.పి.ఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**పాలకుర్తి. నవంబర్ 15 (జనంసాక్షి):** ఈనెల 30వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో కామాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగే గొర్రెలు మేకలు పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా మూడవ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా గొల్ల కురుమల అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి. మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సాదం రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఆ సంఘం మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నకిర్త యాకన్నా, జిల్లా కార్యదర్శి సాదం రమేష్ లు పాల్గొని మాట్లాడుతు గత మూడు సంవత్సరాల నుండి మన జిఎంపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు, వాట్టి వల్ల వచ్చిన ఫలితం ఏంటి అనేది చర్చించి, రాబోయే మూడు సంవత్సరాలు మన గొర్రెల మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కారం కోసం కమీటిలో నిర్ణయాలు తీసుకోని ముందుకు పోవాలని. అందుకు మన గొర్రెల పెంపకందారుల సహాయ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ మహాసభలకు గొల్ల కురుమలు దండులా కదిలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్, ఆ సంఘం నాయకులు కొంగరి ఐలయ్య, బెల్లి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి పెయింటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాలకుర్తి నవంబర్ 15 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన తోటి పెయింటర్ గాయాల సతీష్ ఇటీవల మరణించగా, మృతుడి కుటుంబానికి తోటి పెయింటర్స్ బాసరగా నిలిచి. ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు మృతుడి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి పెయింటర్ యూనియన్ కమిటీ సభ్యులతో కలిసి మండల గౌరవ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ లో సభ్యత్వం తీసుకున్నా పెయింటర్లకు ఎలాంటి ఆపద వచ్చినా తమవంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇరుగు అశోక్, మండల కోశాధికారి గ్యార సురేష్, పాలడుగు ప్రశాంత్, గాదెపాక మల్లేష్, గాయల రవి, తూటి పరుశరాములు, గాదెపాక కుమార్, గాదెపాక హరీష్, వంగాల అశోక్, బండిపెల్లి కృష్ణ, గాదపాక ఎల్లేష్, యాటల మహేష్, గాయల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్ యార్డులో ప్రమాదవశాత్తు లారీ డ్రైవర్ మృతి

**పర్వతగిరి నవంబర్ 15 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మార్కెట్ యార్డులో ఏనుగల్లు మారుతి ఇండస్ట్రీస్ నుంచి బియ్యం లోడుతో వచ్చిన లారీ పైనుంచి డ్రైవర్ మల్లేశం (53) కిందపడి మృతి చెందాడు. మార్కెట్ యార్డులోని గోదాంలోకి బియ్యం లోడును తీసుకువచ్చి... బియ్యం బస్తాల పై ఉన్న కవర్ ను తొలగించేందుకు లారీపైకి ఎక్కి కవర్ తీసే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. పర్వతగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదురాలు/ మృతుని భార్య/ ఎగ్గే లలిత భర్త మల్లేశం 47 సంవత్సరాలు కురుమ, హౌస్ వైఫ్,R/o. ఎస్ఆర్ఆర్ తోట, వరంగల్ మృతుడు/ తన భర్త మల్లేశం తండ్రి సాయిలు 55 సంవత్సరాలు ,లారీ డ్రైవర్ మరియు ఓనర్ గా పనిచేస్తూ ఉంటాడు , వీరికి ఇద్దరు కొడుకులు ఒక బిడ్డ కలదు. వీరికి ఎపి. 29TA9457 నెంబర్ గల లారీ కలదు దినిపై ఫిర్యాది భర్త వడ్లు ,మొక్కజొన్న ,రైసు ట్రాన్స్పోర్ట్ చేస్తూ ఉంటాడు. తేదీ 14 .11 .2025 రోజు మధ్యాహ్నం మూడు గంటలకు మారుతీ రైస్ మిల్ గ్రామం.ఏనుగల్లులో బియ్యం లోడ్ చేసుకొని అదే రోజు సాయంత్రం నాలుగున్నర గంటలకు ఏఎంసీ మార్కెట్ యార్డ్ పర్వతగిరిలో అన్లోడ్ చేయుటకు వచ్చినారు లారీని లోడుతో అక్కడే పెట్టి ఇంటికి వచ్చి తిరిగి ఈరోజు అనగా 15. 11 .25 రోజు ఉదయం 8 గంటలకు ఇంటి నుండి బయలుదేరి పర్వతగిరి చేరుకొని లారీకి ఉన్న టార్పాలిన్ కవర్ విప్పి మడత పెట్టి లారీ క్యాబిన్ పైన పెట్టే ప్రక్రియలో అందాజా 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు లారీ పై నుండి కింద పడగా తలకు బలమైన గాయమై చెవులు ముక్కు నుండి రక్తం కారి అక్కడికక్కడే చనిపోయినారు అనే దరఖాస్తుపై పర్వతగిరి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనదని పర్వతగిరి పోలీసులు తెలిపారు.

## కాళేశ్వరం రాలయాన్ని దర్శించుకున్న లేబర్ డిప్యూటీ కమిషనర్



**కాళేశ్వరం , నవంబర్ 16 , (జనంసాక్షి):** దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని కార్తీక మాసం పురస్కరించుకొని శని వారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటరమణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీస ర్ రఫీ, మర్రి సతీష్ యాదవ్, బి మురళి కుమార్, సత్యం, సంపత్, మనో జ్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ గర్భ గుడిలో అభిషేకం అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకు న్నారు. వీరితోపాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళా మృతి



**ఆత్మకూరు, నవంబరు 15, (జనంసాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన తక్కల్లపల్లి సూరమ్మ శనివారం ఉదయం మరణించినందున తీవ్ర విషాదాన్ని కలిగించింది.సాదాసీదా జీవన శైలితో, కుటుంబం పట్ల అపారమైన ప్రేమతో అందరికీ ఆదర్శంగా నిలిచిన సూరమ్మ అనారోగ్యంతో అకాల మృతి కుటుంబ సభ్యులనే కాదు, గ్రామస్తులందరినీ కలచివేసింది. సూరమ్మ అకాల మరణం గ్రామం లోని మహిళలు ప్రజాప్రతినిధులు కన్నీరు మున్నీరై దుఃఖ సాగరంలో మునిగిపోయారు.

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని ఆకస్మికంగా పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ డిడి దేశీరాం



**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (జనంసాక్షి):** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం 4 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్ ఈదుల పూసపల్లి శిక్షణ కేంద్రంలో డిప్యూ టీ డైరెక్టర్ గుగులోత్ దేశీరాం నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. శిక్షణా శిబిరంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లతో చర్చించి జరుగుతున్న కార్యకలాపాలపై వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలో మొత్తం నాలుగు శిక్షణా కేంద్రాల ద్వారా కెపాసిటీ బిల్డింగ్ అంశంపై ఐదు రోజులపాటు శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కమిషనర్ డ్రైవర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణను ఉపాధ్యాయులు సమయపాలనతో, శ్రద్ధగా వినియోగించుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్ ఆదేశించారు.

## కబడ్డీలో విద్యార్థుల ప్రతిభ



**పాలకుర్తి, నవంబర్ 15(జనంసాక్షి):** జనగాం జిల్లా కేంద్రంలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కబడ్డీ క్రీడల్లో ద్వితీయ బహుమతి సాదించిన పాలకుర్తి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్బాషా షేక్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయ రాలు పాయం శోభరాణి మాట్లాడుతూ విద్యార్థులు అటు చదువులోనూ, ఇటు ఆటల్లోనూ రాణిస్తూ పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాలు 3 కబడ్డీ క్రీడల్లో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, పీడీ మామిండ్ల సోంమల్లు, గుగులోతు బలరాం. బై కానీ వెంకన్న. రవి. సుమతి. శోభ. మాలతి. ఉన్నారు.

## గంప వరలక్ష్మి అనే మహిళ ఇల్లు మంటలకు దగ్ధం



**ములుగు/ వెంకటాపూర్, నవంబర్ 15(జనంసాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోనీ గంపోనిపల్లి పల్లె లో గంప వరల క్ష్మి అనే మహిళ దేవునికి దీపం పెట్టి పనికి పోతున్న సమయంలో అనుకోకుండా మంటలు చెలరేగి ఇల్లు దగ్ధం కావడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన గంప వరలక్ష్మి కూలి పని చేసుకుం టూ జీవనం సాగిస్తుంది.ఇద్దరి చిన్నపిల్లలనీ ప్రభుత్వ హాస్టల్లో చదివి పిస్తుంది.బీరువా తో సహా విలువైన వస్తువులు దగ్ధం కావడం జరిగి ంది.రెవెన్యూ శాఖ అధికారులు వచ్చి వివరాలు తీసుకోవడం జరిగిం ది. సదరు మహిళ నిరుపేద కుటుంబానికి చెందినది కావున ప్రభు త్వం స్పందించి మహిళకు సహాయం చేయాలని గంపోనిపల్లి ప్రజలు కోరారు.

## పత్తి జిన్నింగ్ మిల్లుల పత్తి కొనుగోలును పూర్తిగా నిలుపుదల

### జిల్లా మార్కెట్ అధికారి ప్రవీణ్ రెడ్డి

**మహాదేవపూర్ నవంబర్ 15 (జనంసాక్షి):** భారత పత్తి సంస్థ సీసీఐ పత్తి జిన్నింగ్ మిల్లుల విషయములో మిల్లులయజమానులు విధించిన నిబంధ నాలను సడలించేవరకు ఈనెల 17 నుండి రాష్ట్రవ్యాప్తంగా సీసీఐ కొనుగో లు ప్రైవేట్ కొనుగోలు పూర్తిగానిలిపివేసినట్లుగా జిల్లా మార్కెటింగ్ అధికా రి ప్రవీణ్ రెడ్డి తమ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మార్కె టింగ్ అధికారి మాట్లాడుతూ. సిసిఐ జిన్నింగ్ మిల్లులకు పత్తి అమ్ముకునే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి జిన్నింగ్ మిల్లుల యజమానులు విధించిన నిబంధనలు సడలిం చేంత వరకు రైతులు పత్తిని మిల్లులకు అమ్ముకునేందుకు తీసుకురావద్దని జిల్లా అధికా రి ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

### తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి



**గణపురం, నవంబర్ 15(జనంసాక్షి) :** వరి కోత ల సమయంలో రైతులకు ఇబ్బం దులు లేకుండా చూడాలని యంత్రాల యజమానులు నిబంధనల ప్రకారం వరికోత లు ప్రారంభించాలని గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి కోత యజమానులకు ధాన్యం కోత, కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలైన నీడ సౌకర్యం, ఎలక్ట్రానిక్ తూకం మెషిన్, తాగు నీరు, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య మాట్లాడుతూ వరి కోత సమయంలో బ్లోయర్ ఆన్ లో ఉండాలని, మెషిన్ ఆర్ పి ఎం- 18 - 20 ఉండాలని. 3.గేర్ పొసిషన్ ఏ మోడ్ నుండి బి1 కు ఉండే విధంగా వరి కోతలు కోయాలని, తద్వారా తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం వస్తుందని, వరి కోత యంత్రాల యజమానులు, రైతు సోదరులు ఈ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎ గ్రేడ్ వరి క్వింటాల్ కు 2389 లు, కామన్ రకం 2369 లు సన్న ధాన్యం కు క్వింటాల్ కు 500 ల బోనస్ అందించడం జరుగుతుందని రైతులకు వివరించారు. నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నవి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం పిఏసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారులు పవన్ కళ్యాణ్, కళ్యాణ్, అమూల్య, పిఏసి ఎస్ సీఈవో సురేష్,రవీందర్ , సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు

## క్రీడా సామాగ్రి వితరణ

### బిజెపి జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య



**గణపురం, నవంబర్ 15( జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత క్రీడలను కాపాడుకోవాలని భూపాలపల్లి జిల్లా బిజెపి కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య అన్నారు. గణపురం మండల కేంద్రానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు బిజెపి జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్యలిక్రీడ సామాగ్రితో పాటు కోర్టుకు సంబంధించిన నెట్టు ను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, మహేష్ మండల నాయకులు మిట్ట కుమారస్వామి, ఐయిత నరేష్,కుక్కముడి రమేష్, మాదాసుమొగిలి, భూక్యహరిలాల్ క్రీడాకారులు రవీందర్, సతీష్, అంజద్ సదయ్య,చందర్ గౌడ్,సాగర్,తిరుపతి,మల్లేష్ యాదవ్, దుర్గయ్య, రాజ్ కుమార్, శివ, బటికె స్వామి, నామల కుమార్,ఆర్కే వెన్నెల శంకర్, బి రవి,నరసయ్య దుబ్బాల తిరుపతి, ప్రభాకర్ కోచ్, మామిడిశెట్టి రవీందర్ లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన మానుకోట

## ఎమ్మెల్యే డా. మురళీ నాయక్‌కు బీసీ కాలనీలో ఘన స్వాగతం

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిన మానుకోట ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్‌ను శ్రీరాం నగర్ బీసీ కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శంతన్ రామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు బొకేలు, శాలువాలు, మూడు రంగుల మాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో బీసీ బిడ్డ నవీన్ యాదవ్ విజయం సాధించడానికి ఎమ్మెల్యే మురళీ నాయక్ చేసిన కృషి అభినందనీయమని అన్నారు. మానుకోట అభివృద్ధికే అంకితమైన ఎమ్మెల్యే, తన అనుచరులతో కలిసి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ విజయానికి గడపగడప తిరిగారని పేర్కొన్నారు. మానుకోటలో కాంగ్రెస్ పోరాట పంథా కారణం గానే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిచాడని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, కూడళ్ల ఆధునీకరణతో పాటు మౌలిక అవసరాల నిమిత్తం 500 కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపిన మురళీ నాయక్ సేవలను రామరాజు ప్రశంసించారు. అరకొర నిధులతో నిలిచిపోయిన మెడికల్ కాలేజీ, సమీకృత కూరగాయల మార్కెట్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజల ఉపయోగానికి తీసుకొచ్చినందుకు ఎమ్మెల్యేను అభినందించారు. డా, భూక్యా మురళీ నాయక్ నిజమైన ప్రజానాయకుడు, తన కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తను



గుండెల్లో పెట్టుకునే నాయకుడని రామరాజు పేర్కొన్నారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి రావాలని, తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈకార్యక్రమం లో గుగులోత్ రాములు నాయక్, అజ్మీరా సురేష్ నాయక్, ఎడ్ల రమేష్, నీరుటి లక్ష్మీ నారాయణ, భానోత్ హరిసింగ్, బాణాల వీరయ్య, మోత్కూరి శ్యామల్ రావు, ఉమ్మగాని అరుణ్ కుమార్, సోమనర్సయ్య చారి, దేశెట్టి శేఖర్, నల్ల అవేత్ కుమార్, లింగన్న, చెన్నకేశవులు, లాలు, భారతమ్మ, మహబూబి, గోనె శ్యామ్, భద్రు నాయక్, ఆసియా, నాజు, అలియా, లక్ష్మీ, కుందోజు లక్ష్మీ, సునీత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ బిర్సముండా 150వ జయంతి



**నూగూర్ వెంకటాపురం నవంబర్ 15(జనంసాక్షి):-** కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా బర్లగూడెం గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి తాటి మౌనిక అధ్యక్షతన భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి వేడుకను ఘనంగా శనివారం నిర్వహించారు. ముందుగా బీర్స ముండా చిత్ర పటానికి సిద్దబోయిన సర్వేష్, కొర్స నర్సింహా మూర్తి పూలమాల వేసినారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి తాటి మౌనిక మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకను బర్లగూడెం గ్రామపంచాయతీ లో నిర్వహించినట్టు ప్రజలకు తెలిపారు. అనంతరం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, న్యాయవాది చింత సమ్మయ్య, తుడుందెబ్బ జిల్లా నాయకులు సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి మాట్లాడుతూ తెల్ల దొరల నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన స్వతంత్ర సమర యోధుడు బీర్స ముండా అని కొనియాడారు. జారండ్ రాష్ట్రంలోని రాంచి సమీపంలోని ఉలి హాట్ గ్రామం లో 1875 నవంబర్ 15 న జన్మించారు అని వారు తెలిపారు. రవి హస్తమి ంచని బ్రిటిష్ సామ్రాజ్యన్ని గడగడలాడించిన మన్యం వీరుడు బీర్స అని కొనియాడారు. 1857 సిపాయిల తిరుగుబాటు కంటే ముందే ఆదివాసీలు తెల్ల దొరల పై తిరుబాటు చేసారని అన్నారు. ఆదివాసీ యోధుల చరిత్రని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన బాధ్యత పాలకుల పైన ఉందని గుర్తు చేసారు. మొట్టమొదటిసారిగా బర్లగూడెం గ్రామ పంచాయతీ లో బీర్స ముండా 150 జయంతిని నిర్వహించిన కార్యదర్శి తాటి మౌనికకు పంచాయతీ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## దేవరపల్లిలో ఇద్దరు దొంగల అరెస్ట్



**కాటారం నవంబర్ 15(జనంసాక్షి):** కాటారం మండలం పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. 12 నవంబర్,2025 రోజున దేవరంపల్లి గ్రామంలోని అనంతుల రాజసమయ్య యొక్క కిరాణా షాపు నందు దొంగతనం చేసిన గోపాల్పూర్ గ్రామానికి చెందిన ఆకుదారి శ్రీకాంత్, దుర్గం బద్రీనాథ్ అను ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించడం జరిగింది. ఈ నిందితులు విచారణలో భాగంగా వీరు చేసిన మరికొన్ని దొంగతనా లని ఒప్పుకోవడం జరిగినది .ఈ నిందితుల నుండి 8300 నగదును రెండు మొబైల్ ఫోన్లను నాలుగు ట్రాక్టర్ బ్యాటరీలను , ఒక హోమ్ థియేటర్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది అని కాటారం ఎస్ఐ తెలిపారు.

## వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 15 (జనంసాక్షి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రామన్నపేట బట్టల బజార్ లోని శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం శనివారం ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి శనివారం కావడంతో ఎంతో భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. అదేవిధంగా ఆలయంలోని స్వామివారి దర్శనం కోసం ఉదయం నుండి రాత్రి వరకు వేలాదిమంది భక్తులు వచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులతో పాటు ఆలయ కార్యనిర్వహకులు, సిబ్బంది భక్తులకు అన్ని రకాల సేవలు అందించారు.

## ప్రహరీ గోడ నిర్మించి గేట్ ఏర్పాటు చేయాలి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 15 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మునిసిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో ప్రభుత్వ గిరిజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన ఆశ్రమ బాలుర ప్రాథమికోన్నత పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఎదుట విద్యార్థులతో కలిసి ఆందోళన నిర్వ హించామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడు తూ ఈ ఏడాది జూన్ మాసంలో ప్రారంభి ంచిన పాఠశా లకు ఇప్పటి వరకు పాఠశాలకు ప్రహరీ లేకపోవడం వలన రాత్రి వేళల్లో ఇతర వ్యక్తులు వస్తున్నారని , పశువులు, మేకలు వస్తున్నా యనిదీంతో ఇబ్బందులు పడుతుంటే గిరిజన శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. మారుమూల గిరిజన తండాల నుంచి చదువుకోవడానికి వచ్చినా విద్యార్థులు చదువుకో వాలనే ఆశతో వచ్చారని కానీ సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో చదువు లో వెనుక పడుతున్నారని, అధికారులు వచ్చినప్పుడు విద్యార్థులు చెప్తే ఫోటోలు తీసుకొని ఆ తరువాత మరి చిపోతున్నారని అన్నారు. ఈ పాఠశాల ప్రారంభం ఎమ్మెల్యే కృషి ఫలితమేనని,ఇప్పుడు కూడా ఎమ్మెల్యే నే ముందుకు వచ్చి ప్రహరీ గోడ నిర్మాణం, మంజూరు, గ్రౌండ్ లెవెలింగ్ పూర్తిస్థాయిలో పనులుచేయించే విధం గా గిరిజన శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రహరీ మంజూరు అయ్యే కృషి చేయాలని కోరారు.

# గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు

**డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్**

**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 15(జనం సాక్షి):** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ) పసునూరి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని, పుస్తక ప్రదర్శనను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు జ్ఞానాన్ని అందిస్తాయని, అటువంటి విజ్ఞానమే ప్రామాణికంగా మానవతా హృదయాన్ని అందించే గ్రంథాలయాలు సమాజానికి గుండెకాయ లాంటివని పేర్కొన్నారు. ప్రపంచాన్ని మార్చే శక్తి పుస్తకానికి మాత్రమే ఉందని, మంచి వ్యక్తిత్వం పుస్తకాల ద్వారా మాత్రమే ఏర్పడుతుందని, అందుచేత బాల్యం నుంచే చదువుతో పాటు పుస్తక పఠనం పట్ల పిల్లల్లో ఆసక్తి పెంచితేనే విజ్ఞానవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని, పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో బాల సాహిత్యం, ఆధ్యాత్మిక సాహిత్యం, అభ్యుదయ సాహిత్యం, ప్రగతిశీల సాహిత్యం, రెఫరెన్స్, నవలలు, దేశ నాయకుల చరిత్రలు, నిఘంటువులు, పోటీ పరీక్షలకు సంబంధించిన అకాడమీ పుస్తకాలను



ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు జి. విజేందర్, సి హెచ్. రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, బి. యాదమ్మ, గ్రంథాలయ పాఠకులు ముఖేష్, శ్రీకాంత్ శారద, దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్



**కడెం, నవంబర్ 15(జనం సాక్షి) :** కడెం మండల మాజీ వైస్ ఎంపీపీ కట్ట శ్యాంసుందర్ ని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు బిఆర్ఎస్ పార్టీ కడెం మండల అధ్యక్షుడు నల్ల జీవన్ రెడ్డి సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో ఉండి ఇతర పార్టీ వ్యక్తులతో సంబంధాలు కొనసాగిస్తూ, అవసర నిమిత్తం వ్యాపారాలలో అవకతవకలకు పాల్పడినందున ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ గారి ఆదేశాల మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ఇకనుండి బిఆర్ఎస్ పార్టీకి మాజీ వైస్ ఎంపీపీ కట్ట శ్యాంసుందర్‌కి సంబంధం లేదని అన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

**డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు**



**నల్లబెల్లి, నవంబర్ 13 (జనంసాక్షి):** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మిక తనకి చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, తగిన సలహాలు సూచనలను అందజేశారు. అనంతరం అతను మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. చికిత్స కోసం వచ్చిన రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బసవేణి శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలి



**భీమదేవరపల్లి నవంబర్ 15(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం లోని మంగళపల్లి గ్రామానికి చెందిన బసవేణి శ్రీనివాస్ ఇటీవల మంగళపల్లి స్టేజ్ వద్ద టిప్పర్ వాహనం ఢీకొట్టడంతో దుర్మరణం చెందిన ఘటనపై బి.ఎస్.పి పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. పేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ మృతితో ఆ కుటుంబం వీధిబత్తయిందని బి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు.హుస్నాబాద్‌లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఇంజనీ రింగ్ కళాశాల పనుల కోసం బైరాన్ చెరువు సమీపంలోని గుట్టలో మట్టి తవ్వకాలు చేపట్టగా ఆ మట్టిని నేషనల్ హైవే ప్రభుత్వ పనులకు కాంట్రాక్టర్ తరలించే క్రమంలోనే ఈ ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు. ప్రమాదానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తోపాటు నేషనల్ హైవే కాంట్రాక్టర్ కూడా పూర్తి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

## బిర్సా ముండా 150వ జయంతి వేడుకాలు





**గంగారం నవంబర్ 15 (జనం సాక్షి) :** భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను గంగారం మండల కేంద్రంలో ఆదివాసీ ఉద్యోగ సంఘాలు మరియు ఆదివాసీ ప్రజా సంఘాలు సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సువర్ణపాక పాపారావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, భూర్క యాదగిరి,తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు,తుడుందెబ్బ సంఘ నాయకులు పెనక వెంకన్న, ఈసం శ్యామ్‌రావు, భూర్క శ్రీరాములు తదితరులు కూడా పాల్గొన్నారు.

**కడెం, నవంబర్ 15 (జనం సాక్షి) :** కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఏయుపిఎస్ పాఠశాలలో శ్రీ బీర్సా ముండా 150 జయంతి వారోత్సవాలు కార్యక్రమం సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వసంత్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సై సాయి కిరణ్ చేతుల మీదుగా కార్యక్రమాలలో విజయాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తకొండ ప్రధాన రహదారి ప్రమాదకరం!

- **గుంతలతో ప్రమాదకరంగా మారిన రహదారి**
- **బ్రహ్మోత్సవాల ముందు మరమ్మతులు చేయాలని ప్రజల డిమాండ్**



**భీమదేవరపల్లి నవంబర్ 15 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం నుండి కొత్తకొండకు వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం తీవ్రంగా దెబ్బతింది. రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారి రాత్రివేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఏర్పడింది. స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ.కొద్ది దూరం వెళ్లకముందే రోడ్డు రెండు వైపులా గుంతలు పడ్డాయి. బైక్‌పై వెళ్లేవారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అని తెలిపారు.

జనవరి నెలలో కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ప్రతి సంవత్సరం హనుమకొండ, వరంగల్, సిద్ధిపేట, కరీంనగర్ తదితర జిల్లాల నుండి వేలాదిమంది భక్తులు స్వామి దర్శనానికి చేరుకుంటారు.అయితే రహదారి ఇలాగే ఉంటే భక్తుల రాకపోకల సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశంపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉత్సవాల ముందు అధికారులు తక్షణమే స్పందించి గుంతలను పూడ్చి రహదారిని సురక్షితంగా మార్చాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ అధికారులు,ఆర్‌బీ రోడ్స్ శాఖ,మండల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరుతూ లేదంటే బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు.

## ఐరన్ 'మ్యాన్ విజేత' డాక్టర్ నరసింహ రెడ్డికి ఘన సన్మానం



**నిర్మల్ బ్యూరో, నవంబర్15 (జనంసాక్షి) :** ఇటీవల గోవాలో నిర్వహించిన ఐరన్ మ్యాన్ టైటిల్ విజేతగా నిలిచిన నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ న్యూరో వైద్యులు బి ఎల్ నరసింహ రెడ్డిని వినాయక్ సాగర్ స్విమ్మింగ్ గ్రూప్ సభ్యులు శనివారం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.64 దేశాలకు చెందిన పలువురు ఈ పోటీల్లో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఎనిమిది గంటల వ్యవధిలో 21కి.మీ.రన్నింగ్,90 కి.మీసైక్లింగ్,1.9.కి.మీ,ఈత పోటీల్లో విజేతగా నిలిచానని అన్నారు. రన్నింగ్, సైక్లింగ్, కష్టం కాలేదుకాని అరేబియా సముద్రంలో అలలు,నిర్దేశించిన రూట్ మ్యాప్ లక్ష్యాన్ని చేరుకోవడం సులభం కాదన్నారు. కఠోర దీక్షతో ఈవిజయాన్ని సాదిన్నానని అన్నారు. సీనియర్ సిటిజన్ వెంకటరమణ మాట్లాడుతూ డా,,నరసింహ రెడ్డి ఐరన్ మ్యాన్ విజేతగా గెలుపొందడం చాల అభినందనీయమని,నిర్మల్ జిల్లా కు గర్వకారణం అని కొనియాడారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో, ఈత పోటీల్లో ముందుకెళ్లాలని సూచించారు., నేను 72సం,,వయస్సు లోకూడా ప్రతిరోజు వినాయక సాగర్ లో ఈత కొడుతానని అన్నారు.ప్రతి ఒక్కరు ఈత నేర్చుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్విమ్మింగ్ సభ్యులు గుమ్ముల అశోక్,బోడ శ్రీనివాస్, ఈదన్నగారి రాజేశ్వర్,ఆర్మూరి రాజేందర్,బోజన్న,సల్ల శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



**నిర్మల్ బ్యూరో, నవంబర్ 15 (జనంసాక్షి) :** నిర్మల్ కలెక్టరేట్ లో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడారు. తుడుం దెబ్బ అధ్యక్షులు సాకి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు తోడుసం గోవర్ధన్, కార్యదర్శి సూరపు సాయన్న , మాజీ అధ్యక్షులు మొసలి చిన్నయ్య, నాయకపోడు సంఘం నాయకులు పోతురాజు శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్,సిపిఓ జీవరత్నం, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, గిరిజన సంక్షేమ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు

**బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్**



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 15 (జనం సాక్షి)** :హనుమకొండ బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించడానికి డిసెంబర్ 1వ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగాన్ని సవరించాలని ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ కావాలని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా జరుగుతున్న బీసీల ధర్మ పోరాట దీక్షల ముగింపుకు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. బీసీ బిల్లు పై చర్చకు పెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపాలని, డిసెంబర్ మొదటి వారంలో వేలాదిమందితో పార్లమెంటును దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.